తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
18 డిసెంబర్ 2025
పేజీలు : 10



# ప్రశాంతంగా.. 3వ విడత పోలింగ్

**- కౌంటింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ - జిల్లాలో ఐదు మండలాల్లో 88.36 శాతం పోలింగ్ నమోదు**



**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 17 (జనం సాక్షి) :** మహబూబ్ నగర్ జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ముగిసింది. మూడు విడతలలోనూ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా కొనసాగాయని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మూడవ విడత పోలింగ్ బుధవారం ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. చలిని సైతం లెక్క చేయకుండా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. ఉదయం 9.00 గంటల సమయానికి సగటున 25.38 శాతం పోలింగ్ నమోదయ్యింది. 11 గంటల సమయానికి 60.63 శాతం, ఒంటి గంటకు 81.44 శాతం,తుది పోలింగ్ శాతం 88.36 శాతం ఓటింగ్ జరిగింది. కాగా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభం నుండి పోలింగ్ కేంద్రాల్లో పర్యటించి పోలింగ్ ప్రక్రియ పరిశీలించారు. మూడవ విడత ఎన్నికలు జరుగుతున్న మూసాపేట మండలం జానంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం అడ్డాకల్ మండలం గుడిబండ గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని అడ్డాకల్ గ్రామంలోని మిగతా 6లో..



# రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రాంతంలో మరమ్మతులు చేస్తాం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 17 (జనం సాక్షి) :** మహబూబ్‌నగర్ నగరంలోని కలెక్టర్ బంగ్లా సమీపంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి గుంతలు, గతుకులతో ప్రమాదకరంగా మారిందని ప్రజల నుంచి వినతులు అందాయని, ఆ విషయం తన దృష్టికి కూడా వచ్చిందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన స్వయంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రాంతానికి చేరుకుని స్థానిక మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌తో కలిసి బ్రిడ్జిని పరిశీలించారు. రోడ్డు పూర్తిగా దెబ్బతినడం వల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన ఎమ్మెల్యే, ఆర్ అండ్ బి మిగతా 2లో..



# ఆదర్శ మున్సిపాలిటీగా ఇంద్రేశం

**పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం,**

**చెత్త సేకరణ రిక్షాల పంపిణీ..**

**ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరు డిసెంబర్ 17 (జనం సాక్షి)** నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీ అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ..అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మిగతా 9లో..

# నూతన సర్పంచులు గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలి

**ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు**



**ఝరాసంగం,డిసెంబర్17(జనం సాక్షి):** పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచులుగా గెలిచిన అభ్యర్థులు గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు అన్నారు. మండలంలో బిఆర్ఎస్ తరపున గెలిచిన సర్పంచ్ అభ్యర్థులను జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాం కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చేది మన ప్రభుత్వమేనని ఇందుకు నిదర్శనం ఈ పంచాయతీ ఎన్నికలేనని ఎమ్మెల్యే అన్నారు. 33 గ్రామపంచాయతీలో గాను 15 గ్రామపంచాయతీ బిఆర్ఎస్ గెలవడం సంతోషమన్నారు. ఝరాసంగం మండల కేంద్రంలో మిగతా 4లో..



# గ్రామల అభివృద్ధికి పాటుపడాలి

**- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**

**- ఏకగ్రీవమైన సర్పంచ్ రమేష్ నాయక్‌కు సన్మానం**

**ఉర్కొండ డిసెంబర్ 17, (జనం సాక్షి) :** గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనం పల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఉర్కొండ మండలంలోని గుండ్ల గుంటపల్లి లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ రమేశ్ నాయక్, ఉపసర్పంచ్ కొండపల్లి కొండల్ ను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అభినందించారు. గ్రామ పంచా యతీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వడంతో పాటు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు అబ్దుల్ సామి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి



**చిన్న శంకరంపేట డిసెంబర్17 ( జనం సాక్షి)** మండలంలోని జంగారాయి గ్రామంలో సొసైటీ డైరెక్టర్ సంజీవరెడ్డి చనిపోయిన విషయం తెలుసుకొని సంజీవరెడ్డి స్వగ్రామమైన జంగారాయి గ్రామానికి వచ్చి భౌతిక కయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తరువాత అంత్యక్రియలో పాల్గొన్నారు.

# రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రాంతంలో మరమ్మతులు చేస్తాం

పనులు చేసే ఇంజనీర్స్ తోటి పనులకు ఎస్టిమేట్స్ తయారు చేసి, వారం రోజుల్లోగా మరమ్మతు పనులు ప్రారంభించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించారు. అలాగే స్వామి వివేకానంద మహిళా సంఘం భవనాన్ని పునరుద్ధరించి, మహిళా సంఘ భవనం పైభాగంలో విద్యార్థుల కోసం ఆధునిక గ్రంథాలయం, స్టడీ రూం ఏర్పాటు కోసం ఎస్టిమేట్స్ తయారు చేయాలని ఎమ్మెల్యే కమిషనర్‌కి ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మెరుగైన చదువు వాతావరణం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, నాయకులు అద్దీస్, మహమ్మూద్ రియాజుద్దీన్, చందు యాదవ్ పాల్గొన్నారు.



# ఎన్నికల సరళి, బందోబస్తు ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**మక్తల్, డిసెంబర్ 17 (జనంసాక్షి)** నారాయణపేట జిల్లాలోని చివరివిడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మక్తల్, ఉట్కూర్, మాగనూర్, కృష్ణ, నర్వ మండలాలలో ఎన్నికల పోలింగ్ సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్త్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన ఉట్కూర్, మల్లె పల్లి, చినపొర్ల, కచ్వర్, జక్లేర్, మంతన్ గోడ్, కాట్రేవుపల్లి, భూత్పూర్ తదితర పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పోలింగ్ సరళి, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తు ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణం సర్పంచ్ ఎన్నికలు కొనసాగేలా చూడాలని తెలిపారు. అలాగే పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, క్యూ లైన్ లో ఉండేలా చూడాలని ఆయన తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ విభాగం హై అలర్ట్‌లో కొనసాగాలని, శాంతి–భద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతగా ఉండాలని తెలిపారు. ఐదు మండలలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి అని కౌంటింగ్ సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండి కట్టుదితమైన భద్రత



ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పోలింగ్ కౌంటింగ్ సమయంలో ప్రజలు పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.



# ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రత్యేక పోలీసు నిఘా

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**

**శ్రీరంగాపూర్ డిసెంబర్ 17 జనం సాక్షి** పోలింగ్ కేంద్రాల పరిధిలో 163 బిఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్ ) అమలు మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, శ్రీరంగాపూర్, వెంకటాపూర్ గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి ఐపీఎస్ స్వయంగా పర్యవేక్షిస్తూ పరిస్థితిని క్షేత్ర స్థాయిలో సమీక్షిస్తున్నారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు ప్రతి కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఓటర్లు భయభ్రాం తులకు గురికాకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలీసులు పూర్తి స్థాయి భద్రతను కల్పిస్తు న్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలులో ఉందని, ఐదుగురు అంతకన్నా ఎక్కువ మంది గుంపులుగా చేరడం నిషేధమని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రత్యేక పోలీసు నిఘా కొనసాగుతుందని, చట్టాన్ని అతిక్రమించే ప్రయత్నాలకు తావివ్వబోమని హెచ్చరించారు.ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, ప్రజాస్వామ్య పండుగను ప్రశాంతంగా, గౌరవప్రదంగా ముగిం చేందుకు బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమం లోస్పెషల్ బ్రాంచ్ సీఐ. నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, శ్రీరంగాపూర్ ఎస్సై, హిమబిందు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మహబూబ్ నగర్, హన్వాడ మండల బీఆర్ఎస్ సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**





**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 17 (జనం సాక్షి)** రానున్న ఎన్నికల్లో పార్టీ గుర్తుతో ఉంటాయి. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది.. అధి క స్థానాలు గెలుస్తాం. కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన రూ. 3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి, రిజర్వేషన్లను 24% నుంచి 17%కి తగ్గించి హడావుడిగా ఎన్నికలు జరిపింది. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే రావాలి. ఆ నిధులను ఆపే హక్కు ఎమ్మెల్యే.. నాయకుడిని లేదని చెప్పారు. సర్పంచ్‌లకు సహాయం చేసేందుకు లీగల్ సెల్ ఏర్పాటు చేస్తాం. రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడి బాధలు పడుతున్నారని, ఆ చెప్పుల లైన్లు కనపడితే ప్రభుత్వం పరువు పోతుందని ముఖ్యమంత్రి తెలివిగా యూరియా యాప్ తీసుకువచ్చారు. షాపులో దొరకని యూ రియా యాప్‌లో దొరుకుతుందా అని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే. మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. మీరు ఐదేళ్ల కోసం గెలిచారు, మిగిలిన సగం కాలం మన ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు చేసుకుంటారు. రానున్న ఎంపీటీసి, జడ్పీ ఎన్నికల్లో ఐకమత్యంతో కలిసి పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇదే పట్టుదలతో రానున్న మండల, జిల్లాపరిషత్ ఎన్నికల్లో రాణించాలని పిలుపునిచ్చారు. నాయకులు.. కార్యకర్తలు ఐకమత్యాన్ని కోల్పో కుండా కలిసికట్టుగా పార్టీ బలోపే తానికి కృషిచేయాలని, ప్రజల పక్షాన పనిచే యాలని కోరారు. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. ప్రజలు నమ్మి మిమ్మల్ని గెలిపించారు. మీకు వచ్చిన ఈ పదవి ప్రజల కోసం, గ్రామ అభివృద్ధి కోసం పూర్తి స్థాయిలో వినియోగి ంచండి. ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడారు. గ్రామాల్లో పార్టీ బలంగా ఉంది.. ఎక్కువ స్థానాలు బీ ఆర్ఎస్ పార్టీ గెలుస్తుంది. పార్టీకి పట్టు కొమ్మలెక్కన ఉన్న నాయకులు.. కార్యకర్తలకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటాది. కెసిఆర్ పాలమూరు ప్రాజెక్ట్ కోసం సమా వేశం పెట్టి ఉద్యమ కార్యాచరణ రూపొంది సరున్నారు. సమా వేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, హన్వాడ మాజీ ఎంపీపీ బాలరాజు, మాజీ జడ్పీటీసీ నరేం దర్, మహబూబ్ నగర్ మండల పార్టీ అధ్య క్షులు దేవేందర్ రెడ్డి, హన్వాడ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు ఆంజనేయులు, రహమాన్ సీని యర్ నాయకులు కొండ లక్ష్మయ్య, శ్రీని వాసులు, చెన్నయ్య, అల్లావుద్దీన్, అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చదువుతో అసమానతలు తొలగిపోతాయి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి






**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 17 (జనం సాక్షి) :**
మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో మెప్మా కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో ఉచిత కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణకు సంబంధించిన స్టడీ మెటీరియల్స్‌ను ప్రస్తుతం కంప్యూటర్ శిక్షణ పొందుతున్న మహిళా సంఘాల సభ్యులకు ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భవిష్యత్తులో మహిళా సంఘాల సభ్యుల ఖాతా వివరాలు, లోన్ వివరాలు తదితర అన్ని అంశాలు కంప్యూటర్ ఆధారిత విధానంలో నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అందరికన్నా మహబూబ్‌నగర్ ఫస్ట్ (ముందుండాలనే) సంకల్పంతోనే మహిళల కోసం ఈ కార్యక్రమాన్ని తన సొంత నిధులతో చేపట్టినట్లు చెప్పారు. ఒక మహిళ విద్యావంతు రాలైతే ఆ కుటుంబమంతా విద్యావంతులే అవుతారని, మహిళలు చదువుకుంటేనే సమాజంలో ఉన్న అసమానతలు తొలగిపోతాయని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొం దించే ఒక శక్తివంతమైన అడుగుగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. మహిళా సంఘాలను బలోపేతం చేయడమే కాకుండా, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పే అద్భుతమైన కార్యక్రమమిది అని ఎమ్మెల్యే అభివర్ణించారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్రాంతి ఉద్యోగుల దినోత్సవ వేడుకలు

## సంఘం అభివృద్ధికి కృషి చేస్తాం - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్



**సదాశివపేట డిసెంబర్17(జనం సాక్షి)**
విశ్రాంతి ఉద్యోగుల సంఘం అభివృద్ధికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహకారంతో కృషి చేస్తామని ఎమ్మెల్యే తనయుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింత సాయినాథ్ అన్నారు. బుధవారం విశ్రాంతి ఉద్యోగుల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ, పెన్షనర్ల దినోత్సవం వేడుకలను స్థానిక బసవేశ్వర మందిరంలో భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ రాథోడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చింత సాయినాథ్, ఎస్‌టిఓ సంపత్, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు చీల మల్లన్నలు పాల్గొని సీనియర్ పెన్షన్లను శాలువా, పూలదండలతో సన్మానించి విశ్రాంతి ఉద్యోగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి తమ వంతు కృషి చేస్తామన్నారు.

ముఖ్యంగా పెన్షనర్ల సంఘం భవనం కోసం ఎమ్మెల్యే సహకారంతో ఉంటుందని తెలిపారు. ఎల్లవేళలా పెన్షనర్లకు అందుబాటులో ఉండి తమ నిస్వార్థ సేవలు అందిస్తామన్నారు. సంఘం అధ్యక్షుడు నిమ్మల మల్లేశం మాట్లాడుతూ రానున్న రోజులలో సభ్యులందరి సహకారంతో సంఘం అభివృద్ధి చేస్తామన్నారు. అదేవిధంగా సంఘం తరపున హెల్త్ క్యాంపులు, విద్యార్థులకు అవగాహన సదస్సులు, రిటైర్డ్ ఉద్యోగుల ఆరోగ్యం కోసం యోగ, మెడిటేషన్, ఓం శాంతి వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామ న్నారు. సంఘం భవనం కోసం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహకారంతో సొంత భవనానికి స్థలం, నిర్మాణం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, సంఘం ముఖ్య సలహాదారులు బోడపల్లి శంకరప్ప, చింత జనార్ధన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అంబయ్య, విశ్వనాథం, వీరప్ప,సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి నీలి తుక్కుడేదాస్,ప్రధాన కార్యదర్శి వారాధి కాశీనాథ్, కోశాధికారి విశ్వనాథం ,అసోసియేట్ అధ్యక్షుల బుచ్చప్ప,ఉపాధ్యక్షులు సత్యానా రాయణ చిప్తి, మహిళా ఉపాధ్యక్షురాలు నిర్మల నిర్వాహక కార్యదర్శి సిహెచ్ మల్లేశం ,సహాయ కార్యదర్శి భీమ్రావు తదితర సంగం సభ్యులు పాల్గొన్నారు.



# ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## - జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**శ్రీరంగాపూర్ డిసెంబర్ 17 జనం సాక్షి**
వనపర్తి జిల్లాలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా శ్రీరంగాపురం మండల పరిధిలోని వెంకటాపురంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం, శ్రీరంగాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం, పెబ్బేరు మండలంలోని కంచిరావు పల్లి గ్రామపంచాయతిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియ ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. జిల్లాలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఐదు మండలాల్లో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని తెలిపారు. ఓటర్లు నిర్భయంగా తమ అమూల్యమైన ఓటును ప్రశాంతంగా వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దివ్యాంగులు, వృద్ధ ఓటర్లకు ప్రత్యేక సౌకర్యాలను పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

# చెరువులో చేప పిల్లల విడుదల



**ఉర్కొండ డిసెంబర్ 17, (జనం సాక్షి)**
ఊరుకొండ మండలంలోని రాం రెడ్డి పల్లి గ్రామంలోని చెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఉచిత చేప పిల్లలను మత్స్యకార సొసైటీ అధ్యక్షులు యాదయ్య ఆధ్వర్యంలో విడుదల చేశారు. మండలంలోని రాం రెడ్డి పల్లి గ్రామ ముదిరాజులకు కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయం నుండి మూడు రకాలుగా బొత్స, రోట ,బంగారు తీగ మూడు రకాల 69000 చాప పిల్లలు ఇవ్వడం జరిగింది. బుధవారం రోజు గ్రామ చెరువులో విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు యాదయ్య, హరి ప్రసాద్ ,రాము, గణేష్ ,జమ్ముల గణేష్, గుర్రంపల్లి భాను పాల్గొన్నారు.

# మంత్రి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి

## - సంగపూర్ సర్పంచ్ పట్లోళ మమత వెంకటరెడ్డి

**రాయికోడు,డిసెంబర్ 17 (జనం సాక్షి)**
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో తమ గ్రామాభివృద్ధికి కృషి చేయనున్నట్లు సంగాపూర్ గ్రామ నూతన (కాంగ్రెస్) సర్పంచ్ శ్రీమతి పట్లోళ్ల మమత వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి తన పాలకవర్గం అనుచరులతో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య ఆధ్వర్యంలో మంత్రి దామోదర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి నూతన పాలకవర్గానికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మమత వెంకటరెడ్డి మాట్లాడుతూ తమకు 195 ఓట్లు మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు ఎప్పటికి రుణపడి ఉంటానని, మంత్రి సహకారంతో గ్రామ సమస్యలు అన్నిటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, గాల్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.



# నూతన సర్పంచులు గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలి



ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ రాయికోటి వినోద, ఉప సర్పంచ్ గడ్డం మమతలతో పాటు వార్డు సభ్యులను సన్మానించారు. అందరూ సమిష్టిగా ఉండి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఝరాసంగం మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్, మాజీ ఎంపీపీ అధ్యక్షులు సంగీత సంగమేశ్వర్, మాజీ ఎంపీటీసీ రజిని ప్రియా సంతోష్ పాటిల్, నాయకులు ఏజాజ్ బాబా, శ్రీనివాస్ పటేల్, నాగన్న పటేల్, నాగన్న సజ్జన్ శెట్టి, ఉల్లాస్, సామెల్, సద్దాం, కేదార్ చౌతాయిలు పాల్గొన్నారు.

# జాతీయ పెన్షనర్ల దినోత్సవ వేడుకలు



**తూప్రాన్ డిసెంబర్ 17 (జనం సాక్షి):** జాతీయ పెన్షన్ల దినోత్సవం పురస్కరించుకుని తూప్రాన్ మండల విశ్రాంతి ఉద్యోగ ప్రసంగ భవనంలో విశ్రాంత వృద్ధాప్య ఉద్యోగస్తులను ఘనంగా సన్మానించారు రిటైర్డ్ ఉద్యోగులు అయిన కిష్టయ్య రామకృష్ణయ్య ముత్యాలు జగతయ్య రాములు అండలమ్మ నాగభూషణం రఘుపతి రెడ్డి విశ్రాంత ఉద్యోగ సంఘ భవనం నందు విశ్రాంత ఉద్యోగ తూప్రాన్ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి కార్యదర్శి విద్యాసాగర్‌లు శాలువలతో సన్మానించారు.

# కొత్త సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం తేదీ మార్పు

**డిసెంబర్ 17 జనం సాక్షి:** తెలంగాణలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం తేదీలో స్వల్ప మార్పు చోటుచేసుకుంది. ఈ నెల 20న నిర్వహించాల్సిన ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీకి మార్చినట్లు పంచాయతీ రాజ్ శాఖ ప్రకటించింది. ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన వినతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య**



**సంగారెడ్డి, డిసెంబర్ 17 (జనం సాక్షి)** జిల్లాలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తవ్వడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా అంకితభావంతో పనిచేసిన రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బంది, పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారుల సహకారం అభినందనీయమని తెలిపారు. అలాగే ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించిన అభ్యర్థులు, మీడియా ప్రతినిధులకు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య పండుగగా నిలిచిన గ్రామ పంచాయతీ ఎన్నికలనువిజయవంతంగా పూర్తిచేయడంలో అందరి సహకారం కీలకమైందని కలెక్టర్ పేర్కొన్నారు.

# లీడర్లు వెళ్లిపోయిన బిఆర్ఎస్ క్యాడర్లో తగ్గని జోష్

**- అంకిత భావంతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి**
**- సర్పంచులు, వార్డు సభ్యులకు ఘన సన్మానం**
**- సన్మాన కార్యక్రమంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**
**- బిఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు**



**- బిఆర్ఎస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నేతలు**

**ఉర్కొండ డిసెంబర్ 17 (జనం సాక్షి)** గ్రామ పంచాయితీలలో అంకిత భావంతో పనిచేసే పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించిన మండలంలోని మాదారం సర్పంచ్ చిక్కొండ మల్లేష్, వార్డు సభ్యులు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ద్యాప వీరారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో మాజీమంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.

మండలంలోని మధారం గ్రామానిక చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దామోదర్ రెడ్డి కాంగ్రెస్ యువ నాయకులు మేకల శ్రీశైలం, అంకురి శ్రీకాంత్ ,పెరుమా ండ్ల శివ, అంకూరి హరికృష్ణ, అంకూరి వెంకటయ్య, వివిధ నాయకులు తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరడం జరిగింది.

ఈ సందర్భంగా వారికి కండు వాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మండలంలో గత ఎన్నికల సందర్భంలో నాయకులు పార్టీని వదిలి వెళ్లిపోయారని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వెళ్లిన ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా పార్టీని నమ్ముకుని ఉన్నారని క్యాడర్‌లో మాత్రం ఉత్సాహం తగ్గలేదని ముగ్గురు సర్పం చులు, పదుల సంఖ్యలో వార్డు మెంబర్లను గెలిపించారని ఈ సందర్భంగా తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు హుందా తనంతో నిరంతరం ప్రజల్లో ఉంటూ గ్రామ పంచాయతీ నిధులు సద్వినియోగ పరిచి గ్రామాభివృద్ధికి పాటు పడాలని సూచించారు. కార్యక్రమ ంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరారెడ్డి, గ్రామ అధ్యక్షులు మొహమ్మద్ ఇసాక్, నాయకులు వేముల రాములు, పకీరా, యాదయ్య, రాజేందర్ రెడ్డి, రామ్ నారాయణ రెడ్డి, రాజయ్య, సైదులు, బీరయ్య, నాగేష్, అల్లాడి లక్ష్మణ్, మాదరం యూత్ వింగ్ లీడర్ అల్లాడి పాండు, నరేష్ వీరితో పాటు మధారం గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల ఘన విజయం

**హుస్నాబాద్ డిసెంబర్ 17 జనం సాక్షి:** సిద్దిపేట జిల్లా పరిధిలో జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పలువురు అభ్యర్థులు ఘన విజయం సాధించారు. అక్కన్నపేట మరియు హుస్నాబాద్ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభావం స్పష్టంగా కనిపించిందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. అక్కన్నపేట మండలం నందారం గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సుకుర్తి శ్రీలత విజయం సాధించారు.

అదే మండలంలోని పెద్ద తండా గ్రామ సర్పంచిగా గుగులోతు తిరుపతి, బొడిగపల్లి గ్రామ సర్పంచిగా పిట్టల వినోద్, పంతులు తండా గ్రామ సర్పంచిగా లావుడియా రాజు గెలుపొందారు. హుస్నాబాద్ మండలంలో మడద గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బంటు సంపత్, మాలపల్లి గ్రామ సర్పంచిగా వెన్న స్వర్ణలత విజయం సాధించారు. అదే మండలంలోని బంజేరు పల్లె గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి రెక్కల లతా - రాజిరెడ్డి గారు 287 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించడం విశేషం. అక్కన్నపేట మండలం చౌటకుంట తండా గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి భూక్య జాన్ కుమార్ కేవలం మూడు ఓట్ల తేడాతో విజయం సాధించారు. అలాగే ధర్మారం గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూస శ్రీనివాస్ రెడ్డి, చాపగాని తండా గ్రామ సర్పంచిగా గుగులోతు రాజేందర్, అంబానాయక్ తండా గ్రామ సర్పంచిగా బానోతు ప్రమీల గెలుపొందారు. ఈ విజయాలతో సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలపై పట్టును మరింత బలపరచుకున్నదని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# అశుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై దాడులు

**- రూ.8,200 జరిమానా విధింపు**

**హుస్నాబాద్ డిసెంబర్ 17 జనం సాక్షి:** గౌరవ కమిషనర్ గారి ఆదేశాల మేరకు, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం గారి ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని బార్ అండ్ రెస్టారెంట్లు, హోటళ్లు, షాపులపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో శుభ్రత పాటించని సంస్థలు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం చేసిన దుకాణాలు, అలాగే ఫుట్‌పాత్‌లపై అనధికారికంగా ఏర్పాటు చేసిన షాపులపై చర్యలు తీసుకున్నారు. మొత్తం రూ. 8,200 జరిమానా విధించబడినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో పర్యావరణ అధికారి రవికుమార్, జవాన్ సారయ్య, బిల్ కలెక్టర్ సతీష్, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.



# ఉపాధి హామీ చట్టం రద్దు కుట్రకు వ్యతిరేకంగా హుస్నాబాద్‌లో నేడు నిరసన



**హుస్నాబాద్ డిసెంబర్ 17 జనం సాక్షి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలనే బీజేపీ కేంద్ర ప్రభుత్వ కుట్రపూరిత బిల్లులకు వ్యతిరేకంగా నేడు డిసెంబర్ 17, 2025న హుస్నాబాద్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఏఐసీసీ పిలుపు మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు మహాత్మా గాంధీ చిత్రపటాలతో హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నేడు మధ్యాహ్నం 12 గంటలకు నిరసన చేపట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# చట్టాలు తెలుసుకుంటేనే న్యాయం

## చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్



**నారాయణపేట డిసెంబర్ 17(జనం సాక్షి):** చట్టాలు తెలుకుంటేనే న్యాయం జరుగుతుందని నారాయణ పేట కోర్టు చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మి పతి గౌడ్ అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఎక్లాస్పూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ.కే.సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ . కే.లక్ష్మీపతి గౌడ్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ వ్యవసాయం ఆర్థిక వ్యవస్థకు వెన్నె ముక అని, ఆహారం, ఆధునిక పద్ధతులు సేంద్రీ య, సహజ వ్యవసాయం రైతులకు ప్రోత్సాహకా లు, ప్రభుత్వ విధానాల గురించి వివరించారు, రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించి సేంద్రియ, ప్రక ృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి. ఇది మన ఆరోగ్యానికే కాదు, భూమికి కూడా మంచిది. మట్టి ఆరోగ్యం కాపాడు కోవడం, పంటల దిగుబడి పెంచడంలో ప్రక ృతి వ్యవసాయం ఎంతో సహాయపడుతుంది. సరైన మార్కెటింగ్ లేకపోవడం, ధరల హెచ్చుతగ్గులు రైతులకు పెద్ద సమస్యలు. ప్రభుత్వ, ప్రైవేట్ సహకారంతో మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలి."భూసార పరీక్షలు చేయించుకోవడం, పంటల బీమా గురించి తెలుసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చు. పాత పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చు కోవాలి. అధిక దిగుబడినిచ్చే విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ వంటివి నీటిని ఆదా చేస్తాయి. ప్రభుత్వ పథకాలైన ఫసల్ బీమా యోజన వంటివి రైతులకు అండగా నిలుస్తాయి, వాటి గురించి తెలుసుకోవాలి. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదు కచ్చితంగా కలిగి ఉండాలి. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దు తెలిపారు. న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిరభ్యంగా పొందు తారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయి. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు. చిన్న పిల్లలకు 18 ఏళ్లు నిండకముందే వారికీ పెళ్లిళ్లు చేస్తున్నారని తెలిపారు. అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ మరియు పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్త పరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డ్ గే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన, న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ.చంద్రశేఖర్ గౌడ్ ( ఎక్లాస్పూర్ గ్రామ సర్పంచు), పీ.వెంకటేష్ (ఫీల్డ్ అసిస్టెంట్), ఆశప్ప, పారా లీగల్ వారు , గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# నిబద్ధత గల నాయకుడు... వృత్తిని మరవని ఉప సర్పంచ్

**నారాయణపేట డిసెంబర్ 17(జనం సాక్షి):** క్రమశిక్షణ,నిబద్ధత గల బిజెపి నాయకుడు బొంబాయి హన్మంతును ఆదివారం జరిగిన రెండో విడత పంచాయితీ ఎన్నికల్లో వార్డు సభ్యునిగా ఒక్కరే విజయం సాధించారు. అయినప్పటికీ నారాయణపేట మండలం అపిరెడ్డిపల్లి పంచాయితీ ఏక పక్షంగా పంచాయితీ నీ కై వడం కాంగ్రెస్ చేసుకుంది. అయినా బిజెపి నుంచి విజయం సాధించిన వార్డు సభ్యులు బొంబాయి హన్మం తు క్రమశిక్షణ నిబద్ధతను పరిగణలోకి తీసుకొని ఉప సర్పంచ్ గా ఎన్నుకోవడం విశేషం.హన్మంతు 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానం లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కరుడుగట్టిన బిజెపి నాయకునిగా కొనసా గుతూ విలువలు పెంచా రు.దాంతో



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొత్తు లేకపోయినా కాంగ్రెస్ పార్టీ హన్మంతు నిబద్ధతను చూసి ఉప సర్పంచ్ గా ఎన్నుకు న్నారు.అయితే ఆయన వ్యవసాయ వ ృత్తిని ఎంతగా ప్రేమిస్తాడో ప్రజలను అంతే ప్రేమిస్తాడు.బుధవారం నారా యణపేట సంత బజార్ లో ఉప సర్పంచ్ అయినప్పటికీ ఎలాంటి భేషజాలు లేకుండా తను పండించిన కూరగాలను సంతలో కూర్చుని విక్రయిం చారు.ఈ సందర్భంగా హన్మం తు మాట్లాడుతు ఎవరు సహకరించక పోయినా ప్రజల మమకారం తన క్రమశిక్షణతో విజయం సాధించానని అన్నారు.తను చేసే వ్యవ సాయంపై ఎంత శ్రద్ధ చూపు తానో ప్రజల సమస్యల పరి ష్కారానికి అంతే శ్రద్ధతో పని చేస్తానని అన్నారు.తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని అన్నారు.

# అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

**గద్వాల టౌన్, డిసెంబర్ 17 (జనంసాక్షి):** అప్పుల భారాన్ని భరించలేక ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం గద్వాల పట్టణం పిల్లిగుండ్ల కాలనీలో చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం, నరసింహ ఆచారి (23) అనే యువకుడు తాను నిర్మించుకుంటున్న నివాసంలో ఉరి వేసుకుని మ ృతి చెందాడు.స్థానికులు గమనించి వెంటనే పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపిన వివరాల మేరకు ఒక వ్యక్తి తన దగ్గర డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశాడని తెలిపారు.తను ఇల్లు నిర్మించేందుకు ఇతరుల వద్ద కూడా అప్పులు చేయగా, అప్పు ఇచ్చిన వారు ఒత్తిడి చేయడంతో యువకుడు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని పేర్కొన్నారు. ఈ సందరరేలో అప్పులు తీర్చలేకా మానసిక ఒత్తిడితో మధ్యాహ్న సమయంలో తాను నిర్మించుకుంటున్న ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# అంతిమ యాత్రలో మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీ

**చిన్న శంకరంపేట డిసెంబర్ 17(జనం సాక్షి)** జంగరాయి గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి రాజన్నగారి సంజీవరెడ్డి గత వారం రోజుల క్రితం గుండెపోటుతో అస్పత్రిలో చేరగా నిన్న రాత్రి మరణించిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి , శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి వారి భౌతికఖాయానికి పూలమాల వేసి నివాళు లు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# చంద్ర గట్టు గ్రామములో ఐమాక్స్ లైట్లకు బిజెపి నాయకులు భూమి పూజ



**అమరచింత జనం సాక్షి డిసెంబర్ 17** మండల పరిధిలోని చంద్రగట్టు గ్రామ చౌరస్తాలో దగ్గర బిజెపి ఎంపీ డీకే అరుణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి సహాయ సహకారాలతో ఐమాక్స్ లైట్లకు బుధవారం మండల అధ్యక్షులు మల్లారెడ్డి పసుల సురేందర్ గడ్డల శ్రీకాంత్ శీను ఆనందు రాయప్ప అంజి కురువంజి



అనిల్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా ఐమాక్స్ లైట్లు అడిగిన గత ప్రభుత్వం పట్టించుకోలేదని బిజెపి ప్రభుత్వం మా అవసరాలను గుర్తించి మా గ్రామంలో ఐమాక్స్ లైట్లకు నిధులు ఇచ్చేందుకు చొరవ చూపారని అందుకు మా గ్రామ పెద్దలు ప్రజలు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విఠలాపురంసర్పంచ్ సులాంతమ్మ దివ్యాంగులు సన్మానం

**మల్దకల్ డిసెంబర్ 17 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండలం విఠలాపురం గ్రామంలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన జిల్లా దివ్యాంగుల సేవా సంఘం సభ్యుడైనమల్దకల్ వారి సతీమణి సులాంతమ్మ ఘన విజయం సాధించారు. అలాగే ఎన్నికైన సందరరేగా బుధవారం విఠలాపురం గ్రామ సర్పంచ్ విజయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా సేవా సంఘం అధ్యక్షులు చంటిబాబు ఆధ్వర్యంలో జిల్లా సభ్యులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంటిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పాల్వాయి జయంతుడు,జిల్లా కార్యదర్శి తుప్పత్రాల వీరయ్య, తిరుమలేష్,తదితరులు పాల్గొన్నారు.





## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**- బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు - కానుగుల జోగయ్య**

**వెల్దండ డిసెంబర్ 17 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన గంగాపురం పార్వతమ్మ (90 ) మంగళవారం సాయంత్రం చనిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ను ఆర్థిక సహాయంగా అందజేశారు. అదేవిధంగా కుటుంబ సభ్యులు అధైర్య పడకుండా కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ గుద్దటి ప్రభాకర్,మాజీ ఉపసర్పంచ్ జాంగిలి నిరంజన్, పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము నాగయ్య, జోగి రవికుమార్, తాటికొండ క ృషా?రెడ్డి, గంగపురం యాదగిరి, 12వ వార్డు మెంబర్ సిరిసనగండ్ల శేఖర్, శివరాజ్, ప్రవీణ్, భాస్కర్, సురేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వడ్త్యావత్ దన్ సింగ్‌కు ఘనంగా సన్మానం

**వెల్దండ్ డిసెంబర్ 17 ( జనంసాక్షి ) :**
వెల్దండ మండల కేంద్రంలో చెదురుపల్లి గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన వడ్త్యావత్ దన్ సింగ్ ను శాలువాలతో సత్కరించి అనంతరం కేకు కటింగ్ చేసి ఘనంగా సన్మానించడం జరిగింది. బొల్లి గుట్ట తండాకు చెందిన గిరిజనులు



అందరూ కలిసి చిన్న పెద్ద తేడా లేకుండా పెద్ద సంఖ్యలో పాల్గొని సన్మానించడం జరిగింది. మా తండాకు చెందిన గిరిజన ముద్దుబిడ్డ మాకు సర్పంచిగా ఎన్నుకోవడం ఒక సువర? అవకాశమని భావిస్తున్నారు. తండాను అభివ ృద్ధి చేసి ముందు ముందు రాబోయే రోజుల్లో ఎన్నో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొల్లి గుట్ట తండాలోని చిన్న పెద్ద తేడా లేకుండా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## మృతురాలి కుటుంబాని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

**- వెల్దండ సర్పంచ్ - మట్ట యాదమ్మ, వెంకటయ్య గౌడ్**



**వెల్దండ డిసెంబర్ 17 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన గంగాపురం పార్వతమ్మ గారు మంగళవారం అనారోగ్యంతో మ ృతి చెందారు. బుధవారం విషయం తెలుసుకున్న వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మ ృతుని కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించారు. వారికి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో. ఉపసర్పంచ్ బస్నముని శీను, 10వార్డు మెంబర్ మసిగుండ్ల వెంకటేష్, 6వ వార్డు మెంబర్ మారేపల్లి శీను, 2వ వార్డు మెంబర్ రంగనాథం, 9వ వార్డు మెంబర్ రమేష్,13 వార్డ్ పురుషోత్తం, మట్ట నాగేశ్వర్, రషీద్, కొయ్యల పుల్లయ్య, బడక రామకృష్ణ, గంగపురం శేఖర్, గంగపురం మల్లేష్, రేవల్లి రాజు, భరత్ గౌడ్, బాబా సమీర్, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా 3వ విడత పోలింగ్

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, మూసాపేట మండలం కొమిరెడ్డి పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో, బాలానగర్ మండలం మోతీ ఘనపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలానగర్ మండల కేంద్రం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, కేతిరెడ్డి పల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సం దర్శించి పోలింగ్ జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించి అక్కడున్న అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలోని ఐదు మండలాల్లో ఉదయం 9 గంటల వరకు 25.38 శాతం పోలింగ్ నమోదవగా, ఉదయం 11 గంటల వరకు 60.63 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు 81. 44 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు వెల్లడిం చారు. ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. మెడి కల్ క్యాంపు, ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? అని తనిఖీ చేశారు. మూడవ విడతలో మొత్తం 133 సర్పంచ్ స్థానాలకు గాను, నామినేషన్ల ఉపసంహరణ నాటికే 10 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. జడ్చర్ల మండలంలో ఒక సర్పంచ్ స్థానానికి ఎవ్వరూ నామి నేషన్ దాఖలు చేయనందున మిగిలిన 122 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అదేవిధంగా మొత్తం 1152 వార్డు స్థానాలకు గాను 231 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 7 వార్డ్‌లలో జీరో నామి నేషన్లు దాఖలు అయ్యాయి. వీటిని మినహాయిస్తూ, 914 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 1152 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా విస్తృత ఏర్పాట్లు చేయడమే కాకుండా, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్. ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకో వడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు..క్రిటికల్ పోలింగ్ కేం ద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పా టు చేయడంతో పాటు, వెబ్ క్యాస్టింగ్ జరిపించా మని, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరు ను, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవే క్షించడం జరిగిందన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగగా, నిరీ?త సమయం లోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సం ఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించారు.

**కౌంటింగ్ ప్రారంభం**

పోలింగ్ ముగిసిన అనంతరం కౌంటింగ్ కేంద్రాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడు మ ఓట్ల లెక్కింపు ప్రారంభించి ఫలితాలను వెల్లడించేలా విస్తృత చర్యలు చేపట్టారు.కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకం గా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ననుసరించి కౌంటింగ్ కేంద్రాలలో వీడియో గ్రఫీ ద్వారా కౌంటింగ్ ప్రక్రియ రికార్డ్ చేయడం జరిగింది.జడ్చర్ల మండలం గంగా పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కౌంటింగ్ ప్రక్రియ పరిశీలించారు. కౌంటింగ్ సందఠరేగా ఏ చిన్న తప్పిదానికి సైతం





తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు ఈ సందఠరేగా సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు స్టేజ్ 1,2 ఆర్.ఓ.లకు, పి.ఓ.లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి మాస్టర్ ట్రైనర్‌ల ద్వారా శిక్షణ అందించారు. సాధారణ ఎన్నికల పరిశీలకురాలు శ్రీమతి కాత్యాయని దేవి, ఐ. ఏ ఎస్ పోలింగ్ కేంద్రాలను, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను, ఎప్పటి కప్పుడు సమావేశాల ద్వారా ఎన్నికల నిర్వహణ పై సూచనలు చేశారు. జిల్లాలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి జానకిలు పోలింగ్, కౌంటింగ్ నిర్వహణ కు చేపట్టిన పటిష‘ చర్యల ఫలితంగా వారి సూచనలు మేరకు అధికారులు సమన్వయంతో మూడు దశల్లో నిర్వహించిన రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి

### జడ్చర్ల మండలంలో 9.47 శాతం పోలింగ్

### పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్పీ జానకి

**జడ్చర్ల, డిసెంబర్ 17 (జనంసాక్షి):** జడ్చర్ల మండల పరిధిలో 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మండల పరిధిలోని మొత్తం గ్రామాలలో కలిపి 40288 ఓటర్లు ఉండగా 90.47 శాతం పోలింగ్ కాగా అందులో మహిళలు 18452, పురుషులు 17995, ఇతరులు 1 కలిపి మొత్తం 36448 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 457 మంది మహిళ ఓట్లు అధికంగా పోలవడం విశేషం. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ డీ జానకి ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభం నుండి పోలింగ్ కేంద్రాల్లో పర్యటించి పోలింగ్ ప్రక్రియ పరిశీలించారు. జడ్చర్ల మండలం గంగా పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కౌంటింగ్ ప్రక్రియ పరిశీలించారు. కౌంటింగ్ సందఠరేగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని అధికారులకు సూచించారు. మండలంలోని నస్రుల్లాబాద్ లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థిగా పోటీ చేసిన నిర్మల బాలస్వామి ఆ గ్రామంలో గత నలభై ఏళ్లుగా





కొనసాగుతున్న ఒకే కుటుంబ పాలనను అంతం చేసి ఒక కొత్త చరిత్రను స ృష్టించారు. దీంతో గ్రామంలో జరిగిన ఎన్నికల్లో అనూహ్యంగా 524 ఓట్ల మెజార్టీతో నిర్మల బాలస్వామి సర్పంచుగా విజయం సాధించి కుటుంబ పాలనకు తెరదించారు. కాగా నిర్మల బాలస్వామి ఘన విజయం సాధించడం పట్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తన విజయానికి వెన్నంటి నిలిచిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి సర్పంచ్ నిర్మల, బాలస్వామి క ృతజతలు తెలిపారు. అధికారులు కేంద్రాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేయడంతో పోలింగ్ ప్రశాంతంగా సాగింది. రూట్ అధికారులు ఎప్పటికప్పుడు ఓటింగ్ సరళి పరిశీలించారు. జిల్లా ఎస్పీ డీ జానకి మండల పరిధిలోని గంగాపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ చేపట్టిన భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా పారదర్శకంగా సాగేలా సంబంధిత అధికారులు సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. అధికారులు సమన్వయంతో చేపట్టిన మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

## ముగిసిన మూడవ విడత..

# గ్రామ సంగ్రామ సమరం

**- అత్యధికంగా ఉప్పునుంతల మండలం 87.3 శాతం, అత్యల్పంగా అమ్రాబాద్ మండలంలో 75.6 శాతం పోలింగ్**

**- జిల్లాలో 83.1 ఓటింగ్ నమోదు - ఎన్నికల సరళిని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**



**అచ్చంపేట, డిసెంబర్ 17 జనం సాక్షి:** చివరి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు నాగర్ కర్నూల్ జిల్లాలలో ప్రశాతంగా ముగిశాయి. జిల్లాలోని ఏడు మండలాల్లో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఎన్నికల పక్రియను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోశ్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ పరిశీలించారు. జిల్లాలో చివరి దశ ఎన్నికలలో భాగంగా బుధవారం అచ్చంపేట, బల్మూర్, లింగాల, చారగొండ, ఉప్పునుంతల, అమ్రాబాద్, పదర మండలాలలోని 134 గ్రామ పంచాయతీలలో సర్పంచు, 1,064 వార్డు సభ్యులులకు ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 7 గంటలకే గ్రామాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రానికి బయలుదేరి వెళ్లారు. మధ్యాహ్నం 1 గంటకు పోలింగ్ ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఎన్నికల ఫలితాల లెక్కింపును ఆరంభించారు. చివరి విడత ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన పోలింగ్ లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు ఆసక్తి కనబరిచారు.

జిల్లాలో 83.01 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 1,79,464, ఓట్లకు, 1,49,222 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యధికంగా ఉప్పునుంతల మండలంలో 87.3 శాతం, అత్యల్పంగా అమ్రాబాద్ మండలంలో 75.6 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అచ్చంపేట మండలంలో 86.09 శాతం, బల్మూర్ మండలంలో 80.06, లింగాల మండలంలో 81.02, పదర మండలంలో 81.05, చారగొండ మండలంలో 86.06 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోశ్ వెల్లడించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష' బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందస్తుగా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అధనపు బలగాలను మోహరించారు. ఫలితాల లెక్కింపు సమయంలోనూ గొడవలు జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. బల్మూర్ మండలం జినుకుంటలో పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.

## స్పీకర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా

**- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాల టౌన్ డిసెంబర్17 జనంసాక్షి**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అనర్హత పిటిషన్ తీర్పుపై స్పందించారు. అనర్హత పిటిషన్‌పై స్పీకర్ ఇచ్చిన నిర్ణయాన్ని తాను స్వాగతిస్తున్నానని తెలిపారు.కావాలనే కొందరు కుట్రపూరితంగా తనపై కేసు వేయించారని ఆరోపించారు.రాజకీయ లాభాల కోసమే అనర్హత పిటిషన్ దాఖలు చేశారని విమర్శించారు.తాను ముఖ్యమంత్రిని కలిసింది పూర్తిగా నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసమేనని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలపై చర్చించేందుకే సీఎం రేవంత్ రెడ్డిని కలవడం జరిగిందన్నారు.గతంలో జడ్పీటీసీగా ఉన్నప్పటి నుంచే రేవంత్ రెడ్డితో కలిసి పనిచేశానని గుర్తుచేశారు.వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలు కాకుండా ప్రజా సేవే తన లక్ష్యమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిపించిన అభ్యర్థులు






**శ్రీరంగాపూర్ డిసెంబర్ 17 జనం సాక్షి**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో బుధవారం రోజు మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు

1) కంబాల పూర్ - విజయ్ రెడ్డి (టిఆర్ఎస్

2) షేర్ పల్లి - వెంకటయ్య యాదవ్( కాంగ్రెస్

3) నగరాల - మహాదేవ్ (కాంగ్రెస్)

4) నాగసానిపల్లి సుజాత రాజశేఖర్ ( కాంగ్రెస్)

5) వెంకటాపూర్ భారతీ ఎల్లయ్య గౌడ్ ( కాంగ్రెస్)

6) జానంపేట- రాముడు (కాంగ్రెస్

7) తాటిపాముల- శిరీష మధు (స్వతంత్ర అభ్యర్థి)

8) శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ ఎన్నిక తుది ఫలితం సమయం పడుతున్నందున ప్రకటించలేదు కౌంటింగ్ కొనసాగిస్తున్నారు.




1) ఎం వెంకటయ్య యాదవ్ సేరిపల్లి సర్పంచ్ 2498

2) తాటిపాముల సర్పంచ్ మధు శిరీష 2488

3)కంబాల పూర్ సర్పంచ్ విజయ్ కుమార్ రెడ్డి 2498

4) నగరాల్లో సర్పంచ్ మహాదేవ సాగర్ 2486

5 నాగసానిపల్లె సుజాత రాజశేఖర్2485

## పేట జిల్లాలో పోలింగ్ ప్రశాంతం

**నారాయణ పేట జిల్లా బ్యూరో డిసెంబర్ 17(జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలో బుధవారం జరిగిన తుది విడత ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా 83.53 శాతం నమోదు అయింది. తుది విడతలో కృష్ణా మాగనూ రు,మక్తల్,నర్వ, ఊట్కూరు మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ ల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ నిర్వహిం చారు. ఐదు మండ లాల్లో కలిపి మొత్తం 1,52,648 ఓట్లు ఉండగా మొత్తం 1,27,502 ఓట్లు పోల్ అయ్యాయి. మూడో విడత లో పోలింగ్ 83.53 శాతంగా నమోదు అయింది. అయితే మొదటి విడత పోలింగ్ 84.58 శాతం, రెండో విడత పోలింగ్ 84.33 శాతంగా నమోదు కాగా, మూడో విడతలో 83.53 శాతం పోలింగ్ నమోదయింది. రెండు విడతల కంటే ఒక శాతం పోలింగ్ తక్కువగా నమోదైంది. కాగా మూడో విడత పోలింగ్ లో మొత్తం ఐదు నాలుగు మండలాల్లో మొత్తం 1,52,648 ఓట్లకు గాను 1,27,502 ఓట్లు పోల్ అయ్యాయి.మొత్తం 78,027 మంది మహిళా ఓటర్లకు గాను బుధవారం జరిగిన పోలింగ్ లో 63,946 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మొత్తం 74,620 మంది పురుష ఓటర్లకు గాను 63,556 మంది తమ ఓటు హక్కునువినియోగిం చుకున్నారు. కాగా ఐదు మండ లాలలో అత్యధికంగా మక్తల్ మండలంలో 86.95 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా క ృషా? మండ లంలో 80.33 శాతం పోలింగ్ నమోదు అయింది.

**మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..**

క ృషా? మండలంలో మొత్తం ఓటర్లు 21,847 మంది ఓటర్లు ఉండగా, 17,550 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో మొత్తం 80.33 శాతం పోలింగ్ నమోదు అయింది.మాగనూరు మండలంలో మొత్తం ఓటర్లు 19,145 మంది ఉండగా, 16,269 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ మండలంలో 84.98 శాతం పోలింగ్ నమోదు అయింది. మక్తల్ మండలంలో మొత్తం 43,701 మంది ఓటర్లు ఉండగా, 37,998 మంది ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. ఈ మండలంలో 86.95 శాతం పోలింగ్ నమోదు అయింది. నర్వ మండలంలో మొత్తం 26,175 మంది ఓటర్లకుగాను 22,013 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 84.1 పోలింగ్ శాతం నమోదు అయింది. ఇక ఉట్కూరు మండలంలో మొత్తం 41,780 మంది ఉండగా 33,672 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో 80.59 శాతం పోలింగ్ నమోదయింది,ఇక చివరిగా ఐదు మండలాలు కలిపి మొత్తంగా 83.53 పోలింగ్ శాతం నమోదు అయింది.

## రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి : డి దుర్గ భవాని

**వీపనగండ్ల, డిసెంబర్ 18 (జనం సాక్షి)**



బుధవారం నిర్వహించిన గ్రామ సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి మంత్రి జూపల్లి క ృషా?రావు, జూపల్లి అరుణ్ మాటలను గౌరవిస్తూ పోటీ నుంచి తప్పుకున్న దుర్గ భవాని బుధవారం తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఈ సందరరేగా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం ఓటు హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని అన్నారు.ముఖ్యంగా యువత రాజకీయ రంగంలో రాణించాలని కోరారు.

## మానవత్వం చాటిన జిల్లా ఎస్పీ సునీత రెడ్డి

**వీపనగండ్ల డిసెంబర్ 17 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో జరుగుతున్న గ్రామ సర్పంచ్ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సునీత రెడ్డి పరిశీలించారు. ఆప్యాయంగా ఓటర్లను పలకరిస్తూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఓటర్లకు సలహా ఇచ్చారు. భద్రత పర్యవేక్షణలో భాగంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న సమయంలో ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన దివ్యాంగుని చూసి మానవత్వంతో ధైర్యంగా ఓటు వేయడానికి ముందుకు వచ్చిన అతన్ని అభినందించారు. దివ్యాంగునికి ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా ఓటు వేసే వెసులుబాటు కల్పించారు. దివ్యాంగుని ఆత్మీయతతో పలకరిస్తూ ఓటు వేసి వారికి మీరు ఆదర్శమని అన్నారు.ఈ సంఘటన చూసిన అక్కడ ఓటర్లు ఎస్పీ సునీత రెడ్డి మానవత్వం గల మనిషని అంటున్నారు. స్థానిక మండల ఎస్సై కే. రాణి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి వెంట ఉన్నారు.





## వెబ్ కాస్టింగ్ తో పోలింగ్ కేంద్రాల పరిశీలన

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 17 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లాలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ నిర్వహణను జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు. బుధవారం ఉదయం ఐడిఓసి సమావేశపు మందిరంలో వెబ్ కాస్టింగ్‌తో పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తూ అలంపూర్,ఇటిక్యాల, మానవపాడు, ఉండవల్లి,ఎర్రవల్లి మండలాల్లో పోలింగ్ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల యంత్రాంగం పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మూడో విడత ఎన్నికలు జరిగే ఐదు మండలాల్లో మొత్తం 75 గ్రామ పంచాయతీలలో ఏడు జీపీలు ఏకగ్రీవం కాగా మిగిలిన గ్రామ పంచాయతీలలో సర్పంచ్ తో పాటు 638 వార్డు సభ్యుల ఎన్నికకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో మొత్తం 638 మంది ప్రిసైడింగ్ అధికారులు, 792 మంది ఓపిఓ లు విధులు నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. ఆయా గ్రామ పంచాయతీలలో మొత్తం 1,00,372 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఇందులో 50,976 మంది మహిళలు, 49,393 మంది పురుషులు, ఇతరులు ముగ్గురు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఒక స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారి పోలింగ్ సజావుగా జరిగేందుకు పర్యవేక్షణ చేస్తారన్నారు. జోనల్, స్థానిక మండల స్థాయి అధికారులు,పోలీస్ యంత్రాంగం, ఇతర సిబ్బంది పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించేందుకు విధులు నిర్వర్తిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జడ్పీ డిప్యూటీ సీఈవో నాగేంద్రం, డిపిఓ శ్రీకాంత్, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

**- కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్**

**వెల్దండ డిసెంబర్ 17 ( జనంసాక్షి )**

వెల్దండ మండల పరిధిలోని పోతే పల్లి గ్రామానికి చెందిన రామచంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్లో చికిత్స పొందు తున్న విషయం తెలుసుకున్న కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ చికిత్స పొందుతున్న రామ చంద్రయ్య ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు తెలిపారు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు అనంతరం చికిత్స పొందుతున్న రామచంద్రయ్యకు కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ 50,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో చేప పిల్లల విడుదల

**వెల్దండ డిసెంబర్ 17 ( జనంసాక్షి ) :** వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల మత్స్యశాఖ పంపిణీ చేసిన 50వేల చేప పిల్లలను బుధవారం వెల్దండ మండల కేంద్రంలోని కొండకత్వ తురకకుంట చెరువులలో చేప పిల్లల విడుదల ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ మత్స్యకార సొసైటీ జిల్లా డైరెక్టర్ క్యాసరపు వెంకయ్య ముదిరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కొండ కత్వ చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను మత్స్యకార సొసైటీ ఉపాధ్యక్షుడు అన్నెపు వెంకటేష్,మండల ముదిరాజ్ అధ్యక్షులు బాదేపల్లి మల్లయ్య వార్డు నెంబర్ సభ్యులు గుద్దేటి కిష్టాల్ పురుషోత్తం చారి కొయ్యల పుల్లయ్య ఎండి రషీద్ బయ్య మల్లయ్య, మట్ట నిరంజన్ ఈదులపల్లి శ్రీనివాసులు నిరంజన్ పుట్ట అంజి శివ మట్ట భరత్ గౌడ్ బాలకృష్ణ అంజయ్య చంద్రయ్య మట్ట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్

**- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 17 (జనం సాక్షి)**
గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌ను జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ తెలిపారు. బుధవారం మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మానవపాడు మండల కేంద్రంతోపాటు జల్లాపురం, బోరవెల్లి ప్రభుత్వ పాఠశాలలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ సరళిని పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు వేయడానికి వచ్చేవారిని తప్పించి మిగతా వారిని పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో ఉండేలా చూడాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు.ఆయా పోలింగ్ స్టేషన్ల వారీగా ఉన్న ఓట్ల వివరాలను అడిగి, ఓటర్ల జాబితా ను పరిశీలించారు. ఓటు వేసేందుకు వచ్చిన వారి వివరాలను ఓటరు జాబితాలో చూసి ఎన్నికల





సంఘం నిర్దేశించిన ఏదైనా గుర్తింపు కార్డు పరిశీలించి ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. బ్యాలెట్ పేపర్లపై పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను పరిశీలించారు. ఓటర్లకు బ్యాలెట్ పేపర్లు ఇచ్చాక బ్యాలెట్ బాక్స్ లో వేసేంత వరకు పోలింగ్ అధికారులు పోలింగ్ ప్రక్రియను గమనించాలన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం గేటు లోపల క్యూలో వేచి ఉన్న వారందరికీ ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చే వికలాంగులు, నడవలేని వృద్ధులకు వీల్ చైర్ ఏర్పాటు చేయడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు ఓటర్లతో మాట్లాడి వారికి కల్పించిన సౌకర్యాలపై మాట్లాడారు. అనంతరం కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎన్నికల అధికారులు రామలింగేశ్వర్,రాఘవ, శ్రీనివాస్ జోషి, శివప్రసాద్,అగస్టీన్ పాల్గొన్నారు.

## రామవరం గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బొమ్మ శ్రీశైలం భారీ విజయం

**హుస్నాబాద్ , నవంబర్ 17 జనం సాక్షి:**
రామవరం గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బొమ్మ శ్రీశైలం భారీ మెజార్టీతో విజయం సాధించారు. మొత్తం 191 ఓట్ల మెజార్టీతో ఆయన గెలుపొందినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అలాగే గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆరు వార్డులు దక్కగా, టీఆర్ఎస్ పార్టీకి నాలుగు వార్డు మెంబర్లు వచ్చాయి. ఈ ఫలితాలతో రామవరం గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం కొనసాగనుంది. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని విజయం అనంతరం బొమ్మ శ్రీశైలం పేర్కొన్నారు.



# ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికలు

### సర్పంచ్ అభ్యర్థిగా గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి చంద్రం కృష్ణ గౌడ్

**కౌడిపల్లి డిసెంబర్ 17, (జనంసాక్షి)**

మెదక్ జిల్లా కౌడిపల్లిలో బుధవారం ఉదయం ఏడు గంటలకు మూడవ విడత ఎన్నికలు ప్రారంభమయ్యాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు మధ్యాహ్నం ఒకటి గంటల వరకు 90.8 శాతం పూర్తయినట్లు పోలింగ్ సెంటర్ ఉన్నతాధికారి జూలకంటి శ్రీనివాస్ తెలిపారు. మధ్యాహ్నం ఒకటి తర్వాత పోలింగ్ ముగియడంతో వార్డ్ మెంబర్ల కౌంటింగ్ ప్రారంభమ య్యాయి. వార్డ్ మెంబర్ల వారిగా మొదటి వార్డులో రెడ్డి మాధవి,(కాంగ్రెస్ పార్టీ) రెండవ వార్డ్ గౌడ్ చర్ల ప్రశాంత్ (కాంగ్రెస్ పార్టీ) మూడవ వార్డు సింగూరి దేవేందర్,(ఇండిపెండెంట్ అభ్యర్థి) నాలుగో వార్డ్ పాత్‌లోత్ మురళి, (ఇండిపెం డెంట్ అభ్యర్థి) ఐదవ వార్డ్ ఓబిలాషి మల్లి కార్జున్ గౌడ్, (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) ఆరవ వార్డు గుడ్డంల లక్ష్మి, శరత్,(ఇండిపెండెంట్ అభ్యర్థి) ఏడవ వార్డు చిలుముల రాజీవ్ రెడ్డి, (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) ఎనిమిదవ వార్డు మాసన్న గారి యాదమ్మ, (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) 9వ వార్డు మక్బూల్ (ఇండిపెండెంట్ అభ్యర్థి) పదవ వార్డు మంగల్ పర్తి సందీప్, (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) 11వ వార్డు చల్ల బొంతమ్మ,సంగప్ప,(బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) 12వ వార్డు కిషన్, ( ఇండిపెండెంట్ అభ్యర్థి) మొత్తంలో ఐదు ఇండిపెండెంట్ వార్డు మెంబర్లు ఐదు బిఆర్ఎస్ వార్డు మెంబర్లు, రెండు కాంగ్రెస్ వార్డు మెంబర్లు, స్థానాలు గెలుపొందాయి. చివరగా చంద్రం కృష్ణ గౌడ్, 95 ఓట్ల మెజారిటీతో సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందారు. కౌడిపల్లి మండలానికి చెందిన 35 గ్రామపంచాయతీలో ఏడు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. కన్నారం గ్రామపంచాయతీ కోడూరి రాములు. షేర్ తాండలో గణేష్, పీరియతాండలో నేనావత్ రవళిక, రమేష్, మర్రిచెట్టు తండాలో మాలోత్ రమేష్, హరిచంద్ తండాలో శాలీ బాయ్, కుషన్ గడ్డ తండాలో ధారావత్ రాజు, ధర్మసాగర్ గేట్ తాండ బర్మావత్ సంధ్య, ఏకగ్రీవం కాగా మిగిలిన 28 గ్రామపంచాయతీలో కొత్తచెరువు తండా మూడ్ ధన్సింగ్,(కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి) మనంతాయపల్లి తాండ పాతిలోత్ లక్ష్మి, (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి) సదాశివ పల్లి బోయిని మల్లేష్, (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి) పాంపల్లి పెరమండ్లు కాడి యశోద, (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) ధర్మసాగర్ శివానందరెడ్డి, (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) జాజితాండ రజిత, హరిలాల్,(కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి) వెంకటాపూర్ బి నీరుడి దుర్గమ్మ, (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) పీర్ల తాండ మూడ్ ధనరాజ్,(బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) బూరుగడ్డ గొల్లశేకులు, (బిజెపి అభ్యర్థి) ఆర్ వెంకటాపూర్ తిమ్మాపురం లక్ష్మి,(ఇండిపెండెంట్ అభ్యర్థి) రాజంపేట బాంచదుర్గమ్మ, నాగభూషణం,( ఇండిపెండెంట్ అభ్యర్థి) మహమ్మద్ నగర్ రవి యాదవ్(బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) రైలాపూర్ కురుమ స్వప్న, షేకులు,(కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి)



తిమ్మాపూర్ వెంకాగోని వెంకటమ్మ, (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి) సలావత్పూర్ ప్రవీణ్ రెడ్డి, (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి) నర్సంపల్లి అల్మాయపేట ఎల్లం (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) భుజరంపేట్ పట్లోళ్ల శ్రీనివాస్, (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) కుకుట్లపల్లి నేరడి కుమార్, (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) దేవుల తాండ కోల శ్రీనివాస్, (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) దేవులపల్లి తిరుపతి రెడ్డి, (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి) లింగంపల్లి కేతావత్ షామిలి,(కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి) కొట్టాల బాకీ సుమలత, (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) కంచన్పల్లి నాయుడు సత్యా గౌడ్, (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) పీర్ల తాండ ధన్రాజ్,(బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) వెల్మకన్న కుమ్మరి శివ లీల,సతీష్,(బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) వెంకట్రావుపేట్ కుద్ బోద్దిన్, (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి) ముట్రాజ్ పల్లి సాలె పద్మ (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి) 35 గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థులుగా 12 స్థానాలు కాంగ్రెస్ పార్టీకి దక్కగా 15 స్థానాలు బిఆర్ఎస్ కు దక్కాయి. బిజెపికి ఒకటి దక్కాయి. దీంతో 35 గ్రామపంచాయతీలో గెలిచిన సర్పంచ్ అభ్యర్థుల పార్టీ కార్యకర్తలు మిఠాయిలు పంచుతూ టపాసులు పేలుస్తూ ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కౌడిపల్లిలో సర్పంచ్ గా గెలిచిన చంద్రం కృష్ణ గౌడ్, అభిమానులు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ కి పూలమాలలు, గజ మాలలు, వేస్తూ శాలువాలతో సత్కరించి ఘనంగా సంబరాలు చేసుకున్నారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా ఇంద్రేశం



మున్సిపాలిటీలో విధులు నిర్వర్తిస్తున్న 56 మంది పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే జీఎంఆర్ చేతుల మీదుగా యూనిఫామ్ అందజేశారు. అనంతరం ఆరు గ్రామాలకు చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పరిపాలన వికేంద్రీకరణ.. ఆర్థిక అభ్యున్నతి.. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఇంద్రేశం కేంద్రంగా నూతన మున్సిపాలిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు..సంక్షేమ పథకాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని తెలిపారు. తొలి విడతగా ఇంద్రేశం మున్సిపల్ అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.
మున్సిపల్ కమిషనర్ మొదలు పారిశుధ్య కార్మికుల వరకు ప్రతి రోజు వారికి కేటాయించిన వార్డుల్లో పారదర్శకంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందాలని కోరారు. పట్టుదలతో పనిచేస్తే సాధించలేనిది ఏదీ లేదు అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు స్థానిక పరిశ్రమలు, రియల్ ఎస్టేట్ సంస్థల ద్వారా సిఎస్సార్ నిధులు కేటాయిస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్ షెల్టర్లను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, డిఈ వెంకటరమణ, సిఐ వినాయక్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముంద్రాయి నూతన సర్పంచ్‌గా ఎన్నికైన చామంతి వెంకట్‌కు సన్మానం



**నంగునూరు, డిసెంబర్ 17(జనం సాక్షి)**
నంగునూరు మండలం ముంద్రాయి గ్రామ సర్పంచ్‌గా పోటీ చేసి గెలుపొందిన సంచార జాతికి చెందిన గంగిరెద్దుల కులానికి చెందిన జిడ్డి చామంతి వెంకట్‌ను ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలో గంగిరెద్దుల కులం నుంచి సర్పంచ్‌గా గెలిచిన ఏకైక వ్యక్తిగా నిలిచిన జిడ్డి చామంతి వెంకట్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక గౌరవం లభించింది. ఈ సందర్భంగా ముంద్రాయి గ్రామాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర గంగిరెద్దుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిడ్డి కనకయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టీచర్ వెంకన్న లు జిడ్డి చామంతి వెంకట్‌ను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. అలాగే జిడ్డి చామంతి వెంకట్ గెలుపుకు విశేషంగా సహకరించిన సిద్దిపేట జిల్లా గంగిరెద్దుల సంఘం జిల్లా అధ్యక్షులు మెండె మల్లేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు జిడ్డి సారయ్య లను కూడా పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గంగిరెద్దుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిడ్డి కనకయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టీచర్ వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు జిడ్డి సారయ్య, సిద్దిపేట జిల్లా గంగిరెద్దుల సంఘం అధ్యక్షులు మెండె మల్లేశం, వెంకటయ్య, కాసిం, ఆవుల మల్లయ్య, జన్నెబోయిన సారయ్యతో పాటు గ్రామ ప్రజలు, గంగిరెద్దుల సంఘం మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాల్‌కల్ మండలంలో కాంగ్రెస్‌కే జై కొట్టిన ఓటర్లు

**35 సర్పంచులకు గాను 21 కైవసం**

**11 సర్పంచులను దక్కించుకున్న బారాస మద్దతుదారులు**

**న్యాల్ కల్ లో బీఆర్ఎస్ ఘనవిజయం**







**న్యాల్ కల్, డిసెంబర్ 17, (జనం సాక్షి) :** న్యాల్ కల్ మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటని మరో మారు రుజువైంది. బుధవారం జరిగిన తుది విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధిక మొత్తంలో ఘన విజయం సాధించారు. మండలంలోని 35 గ్రామ పంచాయతీలో ఏకంగా 21 గ్రామ పంచాయతీలను తన ఖాతాలో వేసుకుంది. విపక్ష బారాస 11 స్థానాలను దక్కించుకుంది. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.
మండలంలో 85.99 శాతం నమోదు
మండలంలోనీ 35 గ్రామ పంచాయతీల్లోని 40452 ఓటర్లలో.. పురుషులు 20623, మహిళలు 19829 మేరకు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అమీరాబాద్ లో అత్యధికంగా 95.71, కల్బేమల్ లో అత్యల్పంగా 75.69 శాతం మేర ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు 87.39, పురుషులు 84.60 శాతం మేర వినియోగించుకున్నారు. రేజింతల్ కు చెందిన బారాస బలపరిచిన అభ్యర్థి ఉమారాణి అత్యధికంగా 400 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. రామతీర్థం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి అతి తక్కువ 5 కోట్ల మెజార్టీతో విజయం సాధించారు. మల్గి గ్రామానికి చెందిన అమినాబి కేవలం 11 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. న్యాల్ కల్ కు చెందిన బారాస బలపరిచిన అభ్యర్థి జ్యోతిలక్ష్మి 67 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.
పలు పంచాయతీల్లో ఘర్షణ వాతావరణం......
అధికార, విపక్ష పార్టీలు బలపరిచిన అభ్యర్థులు, మద్దతుదారులతో మండలంలోని డప్పూర్, గుంజేటి, హద్దునూర్, తదితర గ్రామాల్లో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఎన్నికలను శాంతియుతంగా కొనసాగించేందుకు జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్ పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్థానిక సీఐ జక్కుల హనుమంతు, ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో కలిసి ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్న పలు పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా దృష్టి సారించారు.

**ఘన విజయం సాధించిన స్వతంత్ర అభ్యర్థులు**
మండలంలోని అత్నూర్ గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి అర్చన పాటిల్ 85, ముర్తుజా పూర్ గ్రామానికి చెందిన నాగమ్మలు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేసి ఘనవిజయం సాధించారు. మండలంలోని రుక్మాపూర్, చీకూర్తి గ్రామ పంచాయతీల ఎన్నికలు ఏకగ్రీవం (కాంగ్రెస్ పార్టీ మధ్యదారులు) అవ్వగా.. మరియంపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి అధికార, విపక్ష పార్టీల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా ఏకగ్రీమైన విషయం తెలిసిందే.




## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరన

**- ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

**సదాశివపేట డిసెంబర్17( జనం సాక్షి) :** పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నిమ్మల మల్లేశం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ను బుధవారం నాడు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదగా నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. సంఘ%శీ% ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సంఘ భవనం కోసం అన్ని విధాల సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింత సాయినాథ్, సంగం జిల్లా సంయుక్త కార్యదర్శి టి. శ్రీనివాస్, కోశాధికారి షీలా విశ్వనాథం,పట్టణ కార్యదర్శి,తుగుడేదాస్, పెద్దలు అంబటి విశ్వనాథం, నాగారం పెంటయ్య, సిహెచ్ మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**అమీన్పూర్, డిసెంబర్ 17 (జనం సాక్షి)**
పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రామచంద్రాపురం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తమ సర్వీసు కాలంలో ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలోనూ వారి సూచనలు కీలకమని తెలిపారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నాగేష్, పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా కౌంటింగ్ ప్రక్రియ

**- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 17 (జనం సాక్షి)**
మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తి శాంతియుత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. బుధవారం మానవపాడు, ఎర్రవల్లి మండల కేంద్రాల్లోని ప్రభుత్వ పాఠశాలలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్‌లో పారదర్శకత,ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని అన్నారు. కౌంటింగ్ అనంతరం పోలింగ్ సామాగ్రిని రిసెప్షన్ కౌంటర్లో అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నర్సింగ రావు, పదవ బెటాలియన్ కమాండెంట్ జయరాజు, అసిస్టెంట్ కమాండెంట్ నరేందర్ రెడ్డి,ఎన్నికల అధికారులు నుషిత, నరేష్, సయీద్ ఖాన్,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్వతంత్ర అభ్యర్థి అచ్చమ్మ విజయం

**గద్వాల టౌన్ / రాజోలి, డిసెంబర్ 17 (జనంసాక్షి) :**



జిల్లాలో జరిగిన మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సాతర్ల గ్రామ పంచాయతీ అందరి దృష్టిని ఆకర్శించింది. ఇక్కడ వెల్లడైన ఫలితాలు ఆసక్తికరంగా మారాయి. ప్రధాన పార్టీల మద్దతుతో బరిలో నిలిచిన అభ్యర్థులను కాదని స్వతంత్ర అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించుకోవడం విశేషం. ఇక్కడి సర్పంచి స్థానం కోసం మొత్తం ఇద్దరు అభ్యర్థులు పోటీ చేశారు. వారిలో కాంగ్రెస్, భారాస మద్దతుతో ఎన్నికల్లో నెగ్గి సత్తా చాటాలని కొందరు అభ్యర్థులు ప్రయత్నించారు. మరోవైపు స్వతంత్ర అభ్యర్థి సైతం బరిలోదిగి తామేమీ తక్కువ కాదనే రీతిలో ముమ్మరంగా ప్రయత్నాలు చేశారు. చివరికి బుధవారం సాయంత్రం వెలువడిన సర్పంచి ఫలితాల్లో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ..అనూహ్యంగా స్వతంత్ర అభ్యర్థి అచ్చమ్మ తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి 855 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఇక తెరాస మద్దతిచ్చిన పేరాపోగు కాంతమ్మకు కేవలం 64 ఓట్లు వచ్చాయి. గెలుపొందిన అచ్చమ్మ అత్యధిక 800 మెజార్టీ విజయం సాధించడంతో గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు.

## పెబ్బేరు మండలంలో హస్తం హవ్వా., కారు షికారు

**పెబ్బేరు డిసెంబర్ 1 7 (జనం సాక్షి) :** తుది పోరు సర్పంచ్ ఎన్నికల్లో పెబ్బేరు మండలం కాంగ్రెస్ హవా కొనసాగింది. బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు రసవతరంగా పోరు కొనసాగించారు . వైశాఖ పురం గ్రామానికి చెందిన వైద్య విద్యార్థిని నిఖిత 500 పైచిలుకు ఓట్లు సాధించి కాంగ్రెస్ మద్దతుతో గెలుపొందారు. కేవలం బిఆర్ఎస్ పార్టీ షికారు గా కొనసాగారు.. స్వతంత్ర అభ్యర్థులు కూడా నువ్వా నేనా అన్నట్లుగా పోరు కొనసాగించారు. ఏది ఏమైనా స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో మహిళలు పై చేయి సాధించారు.

### మెడిసిన్ విద్యార్థిని కావలి నిఖిత..

## సర్పంచ్‌గా మెరిసే...

### యువతకే పట్టం కట్టారు..

**పెబ్బేరు డిసెంబర్ 17 (జనం సాక్షి)**

పల్లె పోరులో నువ్వా నేనా అన్నట్లుగా తుది పోరు కొనసాగింది. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం వై శాఖపూర్ గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మెడిసిన్ విద్యార్థిని కావలి నిఖిత విజయకేతనం ఎగరవేశారు. గ్రామంలో యువతీకి పటం కట్టి ఉద్యమాల గడ్డగా మరోసారి నిరూపించారు. హేమా హేమీలు పోటీలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కావలి నికిత విజయం సాధించడం పట్ల యువతలో కొత్త ఊపు నెలకొంది. పెబ్బేరు మండలంలో 17 గ్రామ పంచాయతీల గాను కాంగ్రెస్ ఏడు విజయం సాధించగా బిఆర్ఎస్ పార్టీ ఐదు విజయం సాధించాయి. రెండు ఏకగ్రీవం కాగా మరో రెండు స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందారు.

**గ్రామానికి సేవలు అందిస్తా...**

ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సేవ చేస్తానని వైద్య విద్యార్థిని కావలి నిఖిత స్పష్టం చేశారు.. సర్పంచ్ గా గెలుదిన వైద్య విద్యార్థిని నిఖిత తల్లిదండ్రులు తండ్రి డిప్యూటీ తాసిల్దార్ తల్లి ఉపాధ్యాయురా లుగా కొనసాగుతున్నారు. పెద్ద నాన్న కావలి గోవింద్ నాయుడు స్పూర్తితో రాజకీయాల్లో అరెగ్రటం చేశానని తెలిపారు. ఇదే స్పూర్తితో ప్రజాసేవలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే సహకారం తీసుకుంటా నని తెలిపారు. ఆమె విజయం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం తెలిపారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తప్పవు

**- గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 17 (జనం సాక్షి)**

ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రత పరిరక్షణకు మూడు దశల పంచాయతీ ఎన్నికల పూర్తిస్థాయి ప్రక్రియ ముగిసిన, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోనే కొనసాగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు స్పష్టంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతలు ముగిసి ఫలితాలు ప్రకటించినప్పటికీ, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు ఇప్పుడే విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు,డీజేలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం. మూడు విడతల పంచాయతీ ఎన్నికలు పూర్తి అయిన కూడా విజయోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించారాదు. ఎం సి సి అమల్లో ఉన్నంతకాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని, నియమాలను అతిక్రమించే ఏ చర్యనైనా సహించం. ఉల్లంఘనలు జరిగితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. శాంతియుత వాతావరణం నెలకొనడానికి ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.



## అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ షేక్ మదీనా పుస్తక ఆవిష్కరణ

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 17 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో బుధవారం ముస్లిం రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన న్యాయవాది మధుసూదన్ బాబు, శంకర ప్రభాకర్, బైరెడ్డి మధుసూదన్ రెడ్డి పుస్తక ఆవిష్కరించారు. సయ్యద్ నశీర్ అహమ్మద్ రచించి ప్రచురించిన మహాత్మా గాంధీ ముస్లిం సహచరులు, అనుచరులు,పండిత్ రామప్రసాద్ బిస్మిల్ – అష్ఫాఖుల్లా ఖాన్, ఆధునిక భారతదేశం మొదటి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్,మహాత్మా గాంధీ ప్రాణ రక్షకుడు బతాక్ మియా అన్సారీ పుస్తకాలు కూడా భారతదేశంలోని పలు రాష్ట్రాలలో వందలాది చోట్ల గతంలో ఆవిష్కరింబడ్డాయి.ఆ తరహాలోనే ప్రస్తుత సరికొత్త గ్రంథాన్ని కూడా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆవిష్కరణకు ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. 1999లో భారత స్వాతంత్ర్య సమరంలో ముస్లింల పాత్రపై సయ్యద్ నశీర్ అహమ్మద్ రాయడం ప్రారంభించినప్పటి నుండి తన కుటుంబం, స్నేహితుల ఆర్థిక సహాయంతో ప్రచురించిన పలు పుస్తకాలను ఎంపిక చేసిన లైబ్రరీలు,చరిత్ర ఉపాధ్యాయులు, చరిత్ర అధ్యాపకులకు, పాత్రికేయులకు, రచయితలు,ప్రచార మాధ్యమాల సంస్థలకు , ఆసక్తి చూపే పాఠకులకు తన వదాన్యుల కానుకగా అందజేస్తూ వచ్చారనీ వక్తలు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పేర్ నరసింహ, మొహమ్మద్ రహమతుల్లా, అబ్దుల్ నబీ,ఇక్బాల్, షరీఫ్, ఇస్మాయిల్,ఎండి. రఫీ, జావిద్, జునైడ్, పూడూరు రఫీ, తదితరులు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 17(జనం సాక్షి):**

ఒండవ సాధారణ గ్రామ పంచాయతీ మూడో విడత జరుగుతున్న ఎన్నికల పోలింగ్ సరళిని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ బుధవారం కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్‌లో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మూడో విడతలో జిల్లాలోని కృష్ణా,మాగనూరు,మక్తల్,నర్వ, ఊట్కూర్ మండలాల పరిధిలోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగనున్న పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను, కలెక్టరేట్ ఏ వో శ్రీధర్, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, నోడల్ అధికారి సాయిబాబా, డీపీఆర్ ఆర్ వో రషీద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 115 ఏళ్ల వయోవృద్ధురాలు ఇరు వర్గాల మధ్య ఓటు వేయకుండా వెనుతిరిగిన గుండమ్మ

**శ్రీరంగాపూర్ డిసెంబర్ 17 జనం సాక్షి.**

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసాని పల్లె గ్రామానికి చెందిన గుండమ్మ 115 సంవత్సరాల వృద్ధురాలు ఆమెను కు ఇద్దరు కుమారులు ఎవరు కూడా ఆమెను పోషించకుండా కూతురుతో పుల్లగా చర్ల లో ఉంటున్నటువంటి మంగమ్మను గ్రామంలో పోటీ చేస్తున్న వ్యక్తులు ఒకరు తీసుకొని రాగా వారు ఒక కొడుకు ఒక వర్గానికి ఒక కొడుకు ఒక వర్గానికి ఉండడంతో వారు ఆమెను ఓటు వేయకుండా ఇరు వర్గాల మధ్య తో పులాట జరిగి ఆ వృద్ధురాలు ఓటును వేయకుండానే వెనుదిరిగిపోయింది.



## గురుజాల్ సర్పంచ్ కమలమ్మ ఘన విజయం

**కృష్ణ, డిసెంబర్ 17 (జనం సాక్షి):**



మండలంలో గురుజాల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఫలితాల వేలుపడిన వెంటనే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ తరపున కమలమ్మ సర్పంచ్ విజయం సాధించడంతో గ్రామ ప్రజలు బాణసంచా పేల్చి, ఊరేగింపులకు ఏర్పాటు చేశారు. తమ విజయాన్ని గ్రామ ప్రజల ఆశీర్వాదం, అభిమానానికి నిదర్శనంగా భావిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ కు, కఠిన పోటీల్లో ఓట్లతో సాధించి మంచి పోటీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి తమ ముఖ్య లక్ష్మని స్పష్టం చేశారు. ప్రాథమిక సదుపాయాలు విస్తరని, తాగునీటి సమస్యల పరిష్కారం, రోడ్ల మరవత్తులు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై త్వరలోనే కార్యక్రమం చేపడుతామని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా పూర్తి ఎందుకు సహకరించిన గ్రామస్తులు పోలీస్ శాఖ అధికారులకు సర్పంచ్ లు కృతజ్ఞతలు తెలిపారు.

## జనం మెచ్చిన నాయకులే కొత్త సర్పంచులు

**కృష్ణ, డిసెంబర్ 17 (జనం సాక్షి):**

కృష్ణ మండలంలో మూడో విడత ఎన్నికలు స్థానిక ఎన్నికలు కృష్ణ మండలంలోని ఎన్నికలు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియలు బుధవారం ముగిసింది. ప్రజల గ్రామాల వారికి తమ తీర్పులను వెలవరించారు. కాంగ్రెస్ సర్పంచ్ లు ఐనా పూర్ శరణయ్య స్వామి, ఆలంపల్లి తాయమ్మ, ఖాన్ దొడ్డి వెంకటేశ, కృష్ణ నాగరాజు, మురహరి దొడ్డి కుమ్మరి నరసమ్మ, గురుజాల కమలమ్మ, , ఇండిపెండెంట్ గుడేబల్లూర్ గజ్జి శాంతమ్మ, బిఆర్ఎస్ సర్పంచ్ లు, హిందూపూర్ కోరిమెని అశ్విని , తంగిడి లింగప్ప, ముడుమల్ బాలరాజా, కున్సీ మ్యాకల్ సురేష్, కుసుమూర్తి మౌనేశా, బిజెపి చేగుంట విద్యా దరి, , ఎన్నికల ప్రక్రియంగా శాంతియుతంగా పూర్తి అయినందుకు సహకరించిన గ్రామస్తులు పోలీస్ శాఖ అధికారుల,కు యంత్రంగానికి గెలుపొందిన సర్పంచులు, కృతజ్ఞతలు తెలిపారు.